కొనండి! కొనండి!

["అబు తేరసివా" పాటవరుస]

చిన్ని బాలులారా—
చిన్ని బాలులారా - కొనగరండు
బాల పత్రికనూ
మదరాసునుండి వచ్చు మనా
బాల పత్రికనూ
చిన్ని బాలులారా—
ఎన్నెన్నో చిట్టి కథలు మరియు
నాటకంబులన్
ఎన్నెన్నో విధములయిన బొమ్మ
లందు గలవటా ॥చిన్ని॥

బాలులార మనము పంపు
కథలు వేతురూ
ఆదరించి కథలు మీరు
ప్రాయ బూనుడీ
ఆదరించి ఆనందము
చూర కొనండీ
అందమైన బాల మనది
దయను గనండీ
నుడీ—కొనుడీ
మదరాసు నుండివచ్చు బాల
త్రిక కొనండీ ॥చిన్ని॥

-ముళ్ళపూడి వెంకట రమణ
కేసరీ స్కూల్, మదరాసు.
వయసు 14 సం॥

బాలకథలు

ఎవరు చేడ్డి

ఓ రోజున ఒకబాల వాళ్ళ నాన్న దగ్గరకు వచ్చి, 'నాన్నా! నాన్నా నీ వెంట్రుకలు తెల్లగా అవుతున్నాయి యెందువల్ల నాన్నా'—అని యడిగేడు

బాలకు నీతిబోధించడానికి ఇదే సమయం అని వాళ్ళనాన్న ఏమన్నాడు—'కొడుకు చెడ్డపనులుచేస్తే, తండ్రి వెంట్రుకలు తెల్లగా అయిపోతాయిరా బాబూ'—అని యన్నాడు.

'అల్లాగయితే, నా కంటె నువ్వే చాల చెడ్డవాడివి సుమా!' అన్నాడ బాల.

'అదెలాగరా?'-అని యడిగేడు నాన్న

'తాతయ్య వెంట్రుకలు మొగ్గబుట్ట లాగ చాల తెల్లగావున్నాయి కాదూ! అంచేత నువ్వే చాల చెడ్డవాడివి ... యేంరా'— యని జబాబు చెప్పేడు.

నాన్న మారుమాటాడక కోరు మూసుకు పూరుకున్నాడు.

బాల, 'నేనే జయించానని' వుత్సా హంతో ఆటకు వెళ్ళిపోయాడు.

రచయిత:
కోనే పరమేశ్వర బాబు,
ఏలూరు.



చిట్టిపాప-లేగదూడ

[చిట్టిపాప బడిలో నాలుగోక్లాసు చదువుతోంది. అది న్న పల్లెటూరు. చిట్టిపాప బడికివెళ్ళాలంటే కొన్ని పొలాలు టి, ఒక తోటదాటి వెళ్ళాలి. మన చిట్టిపాపకి అందరూ స్నేహ లే. ఒకనాడు చిట్టిపాప బడికివెళ్తూవుంటే తోవలో లేగదూడ మరయింది.]

పాప:- లేగదూడా! కులా గా వున్నావా?

దూడ:- ఓ! కు లా సా గా న్నాను... నువ్వు కులాసాగా న్నావా, చిట్టిపాపా?

పాప:- ఓ...

దూడ:- నువ్విప్పుడు ఎక్క కి వెళ్తున్నావు పాపా?

పాప:- నేను బడికి వెళ్తు న్నాను .. నువ్వికక్కడే చేస్తు న్నావ్?

దూడ:- నేను హాయిగా డుకుంటున్నాను. ఈ పచ్చని చ్చికతింటూ, దుముకుతూ యిగా ఆడుకుంటున్నాను. వ్వుకూడా వస్తావా ఆడు దాం.

పాప:- నేను ఇప్పుడు ఆడను. నేను బడికివెళ్ళి, బాగా చదువు కుంటాను.

దూడ:- ఎందుకు చదువు తావు?

పాప:- బాగాచదివి, పెద్ద దాన్నయాక అందరికీ సహాయం చేస్తాను.

దూడ:- అయితే నేనుకూడా సహాయం చేస్తాను.

పాప:- నువ్వేం చేస్తావ్?

దూడ:- ఈ పచ్చిక బాగా తిని, పెద్దదాన్నయిం తరువా మీ అందరికి పాలు ఇస్తాను.

పాప:- ఒస్ ఇంతేనా?

ఇంటి శుభ్రత

[శ్రీ కవికొండల వెంకటరావు]

చిన్ని కన్నియలము
చేయుంగ వలయును
ఇంటిపనుల నెంతో -
యింపుమీర
గదిని తుడుచునంత
గదియెల్ల నున్నగా
శుభ్రముగ నెసంగు -
చూడుడిపుడు.

దుమ్ముపోవునట్లు
తుడుపుడీ నేలను
ఇసక రేణువింత - యేమి లేదు
ఎప్పుడింత చెడ్డ
యిల్లింత చక్కగా
చేసియెరుగమెంత !
చెత్తగలదో
చూప ఇంత యెత్త
సకియ చూచితివటే
భయము వేయుచుండె -
పట్టిదులుప

తేలూ జెర్రో యుండి
వేలు కుట్టగవచ్చు
అబ్బె ! ఏమికొంప !
అబ్బురంబు!
అదిగో చూడుము వోసి
యొకమూల నొక పెద్ద
సాలిపురుగు బూజు -
వేలబ
కల్లగా దొసి దాని
పుల్లతో దిగలాగు
అందకున్న పీటపైకి నెక్కి
అంత పూర్తి యయ్యె
అంతయు బాగయ్యె
మీకు మంచి పిల్ల లేకయు
మమ్మగొనుడు విధుల
మన్నింతు మెంతయు
పనిని బద్ధకంబుపడము మే

ఎక్కడినుంచి వస్తున్నాయి చెప్పు —పాలనుంచేగా ?

దూడ:- ఏవీ?- నీకు జున్నూ, వెన్నా, చల్లా, నెయ్యి ఇవన్నీ

పాప:- అవునవును. నువ్వు చాలా మంచిదానివి.

[దూరంగా ఆవు "అంబా"

దూడ:- అదుగో మాఅ పిలుస్తోంది... నేను వెళ్ళనా

[దూరంగా బడిగంట పిస్తుంది]

పాప:- అదుగో నాకూ బడికి వేళయింది. నేనుకూ వెళ్తాను.

దూడ:- సరే, మంచిది

ఉలుములు! ఉలుములు!

[అన్నయ్య]

పూర్వం అన్నివస్తువులకీ దేముళ్లుండేవారు. వర్షానికి దేముడు ''వరుణుడు'', నిప్పుకి దేముడు ''అగ్ని'', అలాగే పిడుగుకి దేముడు ''రుద్రుడు''. పిడుగు అంటే మీకు తెలుసునుకదూ! కాశంమీద మేఘాలు క్రమ్మేసి, పెద్దవర్షం కురుస్తూవుంటే, జిగేలుమని మెఱుపులు మెరిసి, ధన్ ధన్ ధన్ ధన్ మని చప్పుడుతో పెద్దస్థంభమువంటి భూమిమీద పడుతుంది—అదే పిడుగు.

ఆ పిడుగు ఆకాశంమీద గుడుగుడుగుడుమని ఎందుకు అవుతుందో తెలుసా?

పూర్వం దేముళ్లకీ రాక్షసులకీ యుద్ధం వచ్చింది. దేముళ్లందరూ తమ ఇళ్లూ వాకిళ్లూ అన్ని వదిలేసి యుద్ధానికి వెళ్ళిపోయారు. ఆ సమయం కనిపెట్టి, పిడుగు దేముడు, అంటే రుద్రుడు, యిల్లగావెళ్లి దేముళ్ళ ధనం అంతా దొంగలాడాడు. దేముళ్లు యుద్ధంనుంచి తిరిగివచ్చేరు. చూసుకొనేసరికి ఇంట్లో ధనం అంతా వరో దొంగిలించేరు. ఎవరు దొంగో దేముళ్ళు నిముషంలో కనిపట్టారు. రుద్రుడ్ని నాలుగు తన్ని, వాళ్ళధనం వాళ్ళు తీసుకున్నారు. రుద్రుడు మెట్టో! మెట్టో! మని అరుస్తూ మేఘాల మాటున పరుగెత్తాడు. ఆ అరుపునే ''ఉఱుము'' అంటాం. ఆ రుద్రుడే గుడుగుడు తాత!

గుడుగుడుతాత!

గుడుగుడు తాత
అడుగులు పరుగిడ
ధబధబ ఉఱుములు
వడివడి కలుగును !

* * *

తెల్లని దినము
నల్లని మేఘము
చల్లని గాలి
భళ్లున వర్షము !

* * *

చిటపట చినుకులు
బొటబొట ధారలు
టపటప వడగళ్ళు
ధబధబ ఉఱుములు

తేలు! తేలు!

[అన్నయ్య]

...ుగో తేలు!...కొట్టు! కొట్టు!''
...య్యో! నన్ను కొట్టకండర్రా!''
...రె! తేలు మాట్లాడుతోంది!''
...ండుండు-విందాం ఏమంటుందో!''

తేలు— నన్నుకొట్టకండర్రా!

నేను— ఏమీ? నిన్నెందుకు చంప తదూ? లేకపోతే మమ్మల్నికుట్టవూ?

తేలు-ఊరికే నేనెందుకు కుట్తానూ?

నేను— ఆయ్యో! నీసంగతి ఎవరికి ...దు! నువ్వు మా అమ్మమ్మని కుట్ట ...ా?

తేలు— మీ అమ్మమ్మ నా మీద ...వేస్తే, నేను భయపడి నాతోకతో ...లా''అన్నాను...అంతే...

నేను— ఒస్! ఎంత అమాయకం. కతో వూరికే ''ఇలా'' అందట!— సంగతి ఎవరికి తెలీదు?

గోడమీదబొమ్మ
గొలుసులబొమ్మ
ఒచ్చీ పాయేవారికి
ఒడ్డించేబొమ్మ—

అని పేరు వుండనే వుందికదూ!

తేలు— రామ రామ! రామ రామ! ...తమాట! నన్నలా అనడం మీకు ...్యమేనా! నిజంచెప్పండి, నేనెప్పు ...నా మిమ్మల్ని కుట్టాలని కుట్టానా? ...సాదారంట నేను పోతూవుంటే మీరు దారికి అడ్డంగావచ్చో, నా మీద కాలువేసో, చెయ్యివేసో, ఇటు వంటి పనులు చేస్తే నేను తప్పించుకోడానికని తోకతో 'ఇలా'అంటాను... అంతే...

నేను—నువ్వంటే తోకతో 'ఇలా' అంటావుగాని, ఆ కాటు మాకు ఎంత బాధిస్తుందో నీకు తెలుసా? కొన్నికొన్ని తేళ్లు కుడితే మనిషి చనిపోతాడట కూడాను! అంతవిషం వుంది మీకు!

తేలు—మీరు అన్యాయంగా నన్ను నిందిస్తున్నారుగాని అసలుసంగతి చెప్పేదా! ...అసలు, దేవుడు మన్నందర్నీ ఒక్కలాగే పుట్టించేడు. కాని, మనకీ మనకీ భేదం ఏమిటంటే- భగవంతుడు మీకు తెలివితేటలు, బలం అవీఇచ్చాడు. మాకియ్యలేదు. మిమ్మల్ని మీరు రక్షించుకోడానికి, మీమీ తెలివితేటలు వుపయోగించుకొని కత్తులు తుపాకులు కనిపెట్టారు. కాని, మేమో?... మమ్మల్ని మేము రక్షించుకోడం ఎలాగ? అంచేత దేవుడే మాకు వేరే ఏర్పాటుచేశాడు. మా తోక చివరన ఒక చిన్న ముల్లు పెట్టాడు.

నేను—సరే, ముల్లంటే పెట్టేడుగాని, అందులో విషం ఎందుకుండాలి?

తేలు—ఎందుకో చెప్పనా?..... మాకంటే బలంగల శత్రువులు మమ్మల్ని ఎదిరించి చంపబోతారనుకో!

చంపు! చంపు!

[మదరాసు ఆలిండియా రేడియో పిల్లల ప్రోగ్రాం నుంచి]

అప్పుడు మేవేంచేస్తాం? మాముల్లుతో కుడతాం. త్తముల్లుతో ఉకుడితే నొప్పేవుండదు. అందుచేత దేవుడు మాతోకలో విషం చుఱ్ఱుమనడానికి పెట్టాడు, గులాబిపువ్వు చూడండీ, ఎంతో అందంగా, మృదువుగా వుంటుంది. అటువంటి మెత్తని పువ్వుని మోటుగా నలిపీకుండా, కాపాడ్డానికి ఆ కొమ్మనిండా దేఁవుడు ముళ్లుపెట్టేడు.

నేను—ఒస్! అందమైన గులాబీ పువ్వెక్కడ నువ్వెక్కడ! దానికీ నీకూ సాటా?

తేలు—ఏమీ నేను మాత్రం అందంగాలేనూ? ఇందాక నువ్వే అన్నావుగా 'గోడమీదబొమ్మ, గొలుసు గొసులులబొమ్మ'—అని. నేను అందంగానే వుంటాను. తేళ్ళంటే మీకు ఇష్టంలేదు గనుక మమ్మల్ని అన్యాయంగా చంపుతారు కాబట్టే, మేం మిమ్మల్ని కుడ్తాం. లేకపోతే ఎందుకు కుడతాం?

నేను—తేలూ!—నువ్వెన్ని చెప్పు, నువ్వూ, పామూ మీరందరూ విషపు జంతువులు.

తేలు— నేనోమాట అంటాను కోప్పడవుకదా?—అసలు మనిషిజాతి వున్నవిషం మాకెవ్వరికీ లేదు.

నేను—ఆఁ! ఆఁ! ఏమిటి అంటన్నావూ! మనుష్యులకి విషంవుంటుందా

తేలు—ఓ—బాగావుంది.

తలనుండు విషము ఫణికిని
వెలయంగా తోకనుండు—
వృచ్ఛికమునకున్
తలతోక యనకయుండును
ఖలునకు నిలువెల్ల విషము
గదరా సుమతీ!

అని చెప్పనే చెప్పేరు...

నేను—అబ్బబ్బ! నీమాటలు లేకుండా వున్నాను.

తేలు— ఇంకావిను. మీ మనిషిజాతికి వున్నంతవిషం మాకెవ్వరికీలేదు. మీ విషంవల్లే మీలోమీకు అనూయ శతృత్వం, యుద్ధాలూబాంబులూఅవిన్నీ మీరుచేస్తున్న చెడ్డపనులవల్ల మీకేనష్టం కలుగుతోంది. మీ చెడ్డతనం వల్ల మీకుతేళ్లూ, పాములూ ఇటువంటివన్నీ కుడుతూవుంటాయి.

నేను—తేలూ! పోనీ చెడ్డవాళ్ళ కుడ్తే కుట్టేవుగాని, మా పాపాయిని మాత్రం కుట్టకేం!

తేలు—అలాగే... సెలవు.

అను ప్రత్యేకం—పాట :

బాలుడే గోపబాలుడే !

[మాస్టర్ సాలూరు రాజేశ్వరరావు జెమినీ ఆర్కెస్ట్రా]

ఖింపశాస్ రాగం - తిశ్రగతి.

)వి

బాలుడే. గోపాల బాలుడే
మాపాలి దేవుడూ ॥బాలుడే॥
ఆలమంద మావలెనే
తోలిన వాడూ ॥బాలుడే॥

:మపల్లవి

నాడు కుచేలుడ్నీ
దయతోడ ఏలినాడూ
మరి నేడు మమ్ముగావా
మా ఇంట వెలసినాడూ ॥బాలుడే॥

రణము

ముజ్జగాలు బొజ్జలోన
మోసిన వాడూ
గజ్జలు ఘలు ఘల్లు మనగ
ఆడెడువాడూ, పాట పాడెడువాడు

ఆయమునా ఆ..... ...
తీరమునా చల్లగ పిల్లన
గ్రోవీ ఊడిన వాడూ
క్రిష్ణుడే ఆ చిన్ని - కృష్ణుడే ఆ ॥బాలుడే॥

స్వరం

పల్లవి :

సాగ మపా, ససాని. సాగ మపా,
మగరిని. సాగ రిసా ॥సాగమపా॥
పాని పామ, పాని సరీ గరి
సా రిస నిప గపమా ॥సాగమపా॥

అనుపల్లవి :

పాప పగమ పాపా,
గమ పనిని, నిమప, పనినీ
పని, రీరి, రిని స సరిరీ
రిస, నిరిస. నిపమగపమా ॥సాగమపా॥

చరణము :

పాప్ప, పగమ. పాప్పపగమ
మని పమగరిసా

(ఋ)
దాద్దప, గమ దాద్దప. గమ
పాదని సాపా, గామ. పాదని సాపా
పానిసరీ, సనిపమ,
పాని సరీ, గా గగ, గాగమ
గరిసని. పానిసగరి సా.
పా దనిసా, నిదామ, పాని దపా, సని ॥సాగమప

పిల్లల కథల పుస్తకాలు

తొలిప్రయత్నాలు

కథలంటే పిల్లలకి ఎంతోయిష్టం. కాని మనతెలుగులో చిన్నచిన్న కథల పుస్తకాలు వున్నాయా? బడిలో చదువుకొనే యేవో వాచకపుస్తకాలు తప్ప, పక్కగా ఎక్కాలపుస్తకం సైజులో, పెద్దపెద్ద అక్షరాలతోనూ బొమ్మలతోనూ అచ్చువేసిన పుస్తకాలు లేవనే చెప్పొచ్చు.

ఇటువంటి పుస్తకాలువ్రాసి అచ్చువేయిద్దాం అనే ఉద్దేశంతో శ్రీ అయ్యగారి వీరభద్రరావుగారు వారి పినతండ్రి కీ॥ శే॥ శ్రీ ఇవటూరి కనకాచలంగారి ప్రోత్సాహాన్ని. సుమారు 26 ఏళ్లక్రిందట రెండోమూడో కథలు రాశారు. అందులో యీ చిలకకథ ఒకటి. ఇది శ్రీ గిడుగు సీతాపతిగారి దస్త్రంలో నుంచి సంగ్రహించినది.— సం॥

చిన్నపిల్లలకు
కథల పుస్తకాలు

చిలక పంపిన కబురు

అ. వీరభద్రరావు

కృష్ణవిలాస్
గ్రంథాలయము

1926 ప్రథమముద్రణ

చిలక పంపిన కబురు

అనగనగా బొకారా అనే ఒకవూళ్ళో ఒక వర్తకుడు ఉండేవాడు. వాడు ఇండియాకు సరుకులకోసము వచ్చేటప్పుడు తన యింట్లోవాళ్ళందరిని పిలిచి ఇండియానుంచి ఎవరికి ఏమి తీసుకురావాలని అడిగాడు.

కొందరు మేజోళ్ళు కావాలని, కొందరు జోళ్ళు కావాలని ఎవరికికావలసినవి వాళ్ళు చెప్పేరు. చివరకి తన పెంపుడు చిలకని కూడా పిలిచి అడిగాడు. అది "నాకు ఏమీ తీసుకురానక్కర లేదు. కాని మీరు వెళ్ళే దారిలో ఒక అడవి కనబడుతుంది. అందులో చాలా చిలకలు ఒక చెట్టుమీ ఉంటాయి. అక్కడికి వెళ్ళి 'మీ తాలూక చిలక ఒకటి మా యింటిదగ్గర పంజరంలో ఉంది. అది మిమ్మల్ని చాలా అడిగాన చెప్పమంది' అని చెప్పి అప్పుడు ఏమి జరుగ తుందో మళ్ళీవచ్చి నాకు చెప్పండి." అ అన్నది.

వర్తకుడు ఇండియాకు వెళ్ళి కావలసిన వస్తువులన్నీ కొని తిరిగి వచ్చేటప్పుడు అడవిలో చిలుక చెప్పిన సంగతి జ్ఞాపకం వచ్చింది. ఒక చెట్టుమీద చిలకలన్నీ కూర్చున్నాయి. అక్కడికి వెళ్ళి వర్తకుడు చిలక చెప్పినదంతా చెప్పాడు. అది విని మొన్నమీదనున్న ముసలి చిలక ఒకటి చచ్చి క్రిందపడిపోయింది. పాపము! ఆ చిలక తన చిలకకి బంధువో లేకపోతే స్నేహితురాలో అని వర్తకుడు చాలా విచారించాడు.

వర్తకుడు యింటికి వచ్చాడు. తెచ్చిన వస్తువులన్నీ పిల్లలందరికీ యిచ్చాడు. చిలక మాట ఏమీ చెప్పలేదు. కొంతసేపయిన తర్వాత చిలక, వర్తకుడిని ఏమి జరిగిందని అడిగింది. వర్తకుడు చెప్పనన్నాడు. నీకు దుఃఖమువచ్చే కబురు చెప్పడం ఇష్టంలేదన్నాడు. చిలక పట్టుదలచేసింది. చెప్పక తప్పిందికాదు. ఆ కబురు వినడంతోటే పంజరంలో చిలక చచ్చిపడిపోయింది. వర్తకుడికి చాలా దుఃఖము వచ్చింది. అనవస

రంగా . . కబురువల్ల చిలకని చంపుకొన్నాను గదా యని విచారించాడు. చచ్చిపోయిన చిలకని అవతల పారేశాడు.

చిలక చావలేదు. రివ్వున ఎగిరింది. వర్తకుడు చాలా ఆశ్చర్యపడ్డాడు. అప్పుడా చిలక 'ఓవర్తకుడా! నువ్వు చచ్చినదను

★

కున్న ఆ ముసలిచిలక చావలేదు. చచ్చినట్టు పడిపోయి తప్పించుకోమని నాకు కబురంపింది. కాబట్టి నేనిలా తప్పించుకొన్నాన'ని చెప్పింది. వర్తకుడు చాలా ఆశ్చర్యపడి చిలకల తెలివితేటలకు చాల మెచ్చుకొని ఆ చిలకని వదలిపెట్టాడు.



★

కావలెను!

'బాల'లో ప్రచురించుటకు చక్కని కథలూ, వింతలూ, వినోదాలూ, విజ్ఞాన విషయాలూ, తమాషా బొమ్మలూ కావలెను.

రచనలు, పిల్లలకు అర్థమయ్యే శైలిలో వుంటేనే స్వీకరింపబడును. ప్రకటింపబడిన రచనలకు, 'బాల' తనశక్తికొద్ది తగు పారితోషిక మిస్తుంది.

మేనేజరు, 'బాల'
20, సుందరేశ్వర్ వీధి.
మైలాపూరు, మదరాసు.

తకథ :

తలుపుతియ్! తలుపుతియ్ !!

[కాసులు]

[మన ఇళ్ళల్లో మన అమ్మమ్మా వాళ్ళు పాతకథలు చెప్తూ వుంటే వినడానికి ఎంతో సరదాగా వుంటుంది. నా చిన్నప్పుడు నా అమ్మమ్మ యీకథ చెప్పేది. ఈకథ ఎన్నోసార్లు చెప్పించుకుని వింటూవుండే దాన్ని]

అనగా అనగా ఓ పిల్లి వుండేది. పిల్లికి, పాపం ఇల్లులేదు. ఒకనాడు పిల్లి, 'అయ్యో! ఎలాగ నాకు వుండడానికి మంచి ఇల్లేనాలేదు. నాకు పిల్లలుపుడితే నా కూనల్ని ఎక్కడదాచేది? నాకో ఇల్లు కట్టుకోవాలి'—

అని ఏంచేసిందీ— వీధిలో, రోడ్డుకి అడ్డంగా పడుకుంది. ఇంతట్లో ఒక ఇటికల బండీ ఆ తోవనే వచ్చింది.

ఏయ్ పిల్లీ! పిల్లీ! దార్లోంచి లే! నుజ్జునుజ్జుచేస్తుంది! లే!' అని ఇటికలవాడన్నాడు.

పిల్లి— నేను లేవను.

బండి— లేవకపోతే ఎలాగ! లే లే!

పిల్లి— నేను ఇల్లు కట్టుకోవాలి. నాకో నాలుగు ఇటికలిస్తావా? ఇటికలిస్తే లేస్తాను.

బండి— సరే- ఇంద- తీసుకో —

ఇటికల బండివాడు ఓ నాలుగిటి ఇచ్చేడు. పిల్లి దారి యిచ్చింది. వాడు వెళ్ళిపోయేడు. పిల్లిమళ్ళీ దారికడ్డంగా పడుకుంది. ఇంతట్లోకి ఆ దారినే ఒక పెంకులబండీ వచ్చింది.

పెంకులబండి—పిల్లీ! పిల్లీ! దారికడ్డంగా లే!

పిల్లి— నేను లేవను.

బండి—లేవకపోతే బండి మట్టైపోతుంది- లే! లే!

పిల్లి— నేను ఇల్లు కట్టుకోవాలి. నాకో నాలుగు పెంకులిస్తావా? పెంకులిస్తే లేస్తాను.

బండి— సరే-ఇంద-తీసుకో-

పిల్లి, పెంకులు తీసుకుంది. పెంకుల బండీ వెళ్ళిపోయాక పిల్లి మళ్ళీ దారికడ్డంగా పడుకుంది. ఈసారి ఒక కర్రలబండీ అలావచ్చింది.

కర్రలబండి— పిల్లీ! పిల్లీ!- దారికడ్డంగా లే!

పిల్లి— నేను లేవను.

బండి—లేవకపోతే బండి మట్టైపోస్తుంది, జాగ్రత!

పిల్లి— నేను ఇల్లు కట్టుకోవాలి- నాకు ఓ నాలుగు కర్రలిస్తావా? కర్రలిస్తే లేస్తాను.

కర్రలబండీవాడు కర్రలిచ్చేడు. పిల్లి సంతోషంతో ఆ యిటుకలు, పెంకులు, ఆ కర్రలూ తెచ్చి ఒకయిల్లు కట్టుకొంది. ఆ యింట్లో మూడు కూనల్ని పెట్టింది. అందులో మొదటికూన పేరు 'ఇటికల యిల్లన్న,' రెండోకూనపేరు 'పెంకుల పెద్దన్న;' మూడో కూనపేరు 'కట్టెల కర్రన్న'- అని పేర్లు పెట్టింది.

ఇలావుండగా ఒకనాడు పిల్లి మేత కళ్ళింది. తిరిగి తిరిగి యింటికి వచ్చింది. వీధితలుపు వేసివుంది. అప్పుడు పిల్లి—

ఇటికల యిల్లన్నా!
తలుపుతియ్! తలుపుతియ్!
పెంకుల పెద్దన్నా!
తలుపుతియ్! తలుపుతియ్!
కట్టెల కర్రన్నా!
తలుపుతియ్! తలుపుతియ్!

అని పిలిచింది. వాళ్ళ అమ్మ పిలుపువిని ఇంట్లో వున్న మూడు పిల్లిపిల్లలూ, గెంతుకుంటూవచ్చి తలుపు తీసేయి.

ఇదంతా ఒక నక్క పొంచి వుండి చూసింది. ఈపిల్లి పిల్లల్ని ఎలాగైనామాయచేసి ఎత్తుకపోదాం యని ఆలోచించింది. ఆ మర్నాడు పిల్లి మామూలుగా ఆహారంకోసం వీధిలోని కెళ్ళింది. అప్పుడు యీనక్క మెల్లగా వచ్చి తలుపు కొట్టింది.

నక్క— 'తలుపూ! తలుపూ!'
పిల్లిపిల్లలు— 'ఎవరదీ'...
నక్క— 'నేను! మీ అమ్మని'
పిల్లిపిల్లలు— 'ఛీ! ఛీ! నువ్వు మా అమ్మవి కావు. మా అమ్మ మమ్మల్ని అలా పిలవదు ఫో! ఫో'—

నక్క, బుర్ర గోక్కుంటూ- అక్కడినుంచి వెళ్ళిపోయింది. వెళ్ళి, మెల్లగా గోడవెనకాలే దా గుండి చూస్తోంది ఇంట్లోకి తల్లిపిల్లి ఎక్కడినుంచో ఆహారం పట్టుకుని ఇంటికి వచ్చింది.

ఇటికల యిల్లన్నా!
తలుపుతియ్! తలుపుతియ్!
పెంకుల పెద్దన్నా!
తలుపుతియ్! తలుపుతియ్!
కట్టెల కర్రన్నా!
తలుపుతియ్! తలుపుతియ్!

అని పిలించింది.

పిల్లిపిల్లలు తలుపు తెరిచేయి—పిల్లిలోనికి వెళ్ళింది. ఇక్కడ నక్క, గోడవెనకాలే పొంచివుందికదూ! తల్లి తలుపు ఎలా పిలిచిందో - అంతా ఆ వక్క జాగ్రత్తగా విం ది - ఆ మర్నాడు, పిల్లి ఇంట్లో లేనప్పుడు చూసి మెల్లగా వచ్చింది— వీధితలుపుదగ్గర నిలుచుంది- తన గొంతుక ల్లి గొంతులాగపెట్టి తలుపుకొట్టుతూ—

ఇటికల యిల్లన్నా తకతై తకతై!
పెంకుల పెద్దన్నా తకతై తకతై!
కట్టెల కర్రన్నా తకతై తకతై!

అని పిలిచింది.

ఇంట్లోవున్న పిల్లిపిల్లలు ఆ పిలుపు నవ్వేయి. 'ఛీఛీ నువ్వు మా అమ్మ కావు, ఫో' అని తలుపు తీయలేదు. నక్క, బుర్ర గోక్కుంటూ, మళ్ళా ఓ వెనకకాలే దాగుంది. ఈ సారి వచ్చి పిలిచినపుడు మరీ జాగ్రత్తగా ప్రది... ఆ మర్నాడు పిల్లి యింట్లో ప్పుడు ఆజిత్తులమారినక్క మళ్ళీవ ంది... వచ్చి, తన గొంతుక పిల్లి తుకలాగ మార్చి,

ఇటీకల యిల్లన్నా!
తలుపుతియ్ తలుపుతియ్!
పెంకుల పెద్దన్నా
తలుపుతియ్ తలుపుతియ్!
కట్టెల కర్రన్నా
తలుపుతియ్ తలుపుతియ్!

అంది.

పాపం, పిల్లి పిల్లలు యీ సారి ఆ పిలుపు తమ తల్లిదే అనుకొని దబుక్కున తలుపుతీశాయి.

ఇంకేవుంది! ఆదొంగ నక్క 'హూ' అంటూ పళ్ళు ఇగిలిస్తూ లోనికి ప్రవేశించింది.

పిల్లిపిల్లలు యూ **డూ** — 'మ్యావ్! మ్యావ్!' యని కూకలేశాయి.

అదృష్టవశాత్తూ, ఆ దారిని పోతున్న ఒకకట్టెలవాడు ఆ అరుపువిని, ఆ నక్కని తన్ని తరిమేశాడు. పిల్లి పిల్లలు, 'హమ్మయ్యా! బతికేం' అనుకున్నాయి. ఇంతట్లోకి తల్లిపిల్లి యింటికి తిరిగి వచ్చింది. పిల్లికూనలూ, పిల్లీ హాయిగా వున్నాయి. కథకంచికి, మనం మనింటికి.

[ఇటువంటి పాతకథలు మీకు తెలిసినవి పంపరూ?-పంపిస్తే 'బాల'చాలా సంతోషంతో ప్రచురిస్తుంది — సం.]

మీ బిడ్డ లివరు అండ్ స్ప్లీను వ్యాధిచే
బాధపడుచున్నయెడల వెంటనే పాత్రుడు గారి

బాలసంజీవిని

యీ యండి

ఇతర మందులన్నిటికన్న ఇది ప్రశస్తమని మీకే తెలియగలదు.

వరములకు :—

డా॥ పిళ్ళా పాపయ్య పాత్రుడు & బదర్స్,
11. దక్షిణమాడావీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణం బ్రాంచి :
నం. 7, సారంగపాణి కోవిల్.
తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి :
నెం. 15, పుగళైపిళ్ళై వీధి,
తెప్పకొలం.

జంతువుల వాటిక :

పిల్లిగంభీరం

[అనగా అనగా ఒకవూళ్ళో ఒక పిల్లి ఉండేది. ఆ పిల్లి ఏడు కూనల్ని పెట్టింది. ఆ ఏడు పిల్లికూనలూ గున గునలాడుతూ గెంతుతూ ఆడుకోడం మొదలెట్టేయి. ఒకనాడు ఆ పిల్లి కూనలు అలా ఆడుకుంటూవుంటే తల్లి వాటిని పిలిచింది—

పిల్లి:—కూనలారా! —కూనలారా!
రా రండు రా రండు మాట
చెప్పేదక్ ॥కూ॥

కూనలు:—మ్యావ్ మ్యావ్ ...మ్యావ్
మ్యావ్

పిల్లి:—కూనలారా! కూనలారా!
రా రండు రా రండు మాట
చెప్పేదక్

కూనలు: —ఏలనే, మమ్మేలనే పిలిచేవ్?
మ్యావ్ మ్యావ్—మ్యావ్
మ్యావ్—

పిల్లి:—కూనలారా! కూనలారా !
రా రండు రా రండు మాట
చెప్పేదక్—

* * *

రండి, అందరూ ఇలారండి.
నాదగ్గరికి రండి—

కూనలు:—ఎందుకే అమ్మ పిలిచేవ్? ...
మేం ఆడుకోవద్దూ...

పిల్లి:—అలాగే ఆడుకుందురు గాని—
ఇలా రండి... ఈ ఫలహా
తిని, వెళ్ళి, ఆడుకోండి...

కూనలు:—అమ్మా ! ఈ పలహా
ఏవిటే ?

పిల్లి:—ఇవా? ఇవి ఎలక పకోడీలు.

కూనలు:—ఆయ్ హాయ్! ఎలక ప
డీలు, ఎంత బాగున
యో ! ... అమ్మా-అమ
...ఇవి ఎలా చేశావే?

పిల్లి.—ఎలకని పట్టి తయారుచేశాను

కూనలు:—అమ్మా—అమ్మా ! ఎల
ఎలా పడతారే !

పిల్లి:—అది చెప్పడానికే మిమ్మ
పిలిచేను. ఎలకని ఎలా ప
డతారో—జాగ్రత్తగా విన
...చెప్తాను.

తక్కుచు, తొరుచు - ఇటునటు
నక్కుచు మెల్లంగ కొచి, మాయ
తోడ
గ్రక్కున నుఱుకుచు - కంఠము
నొక్కుచు పట్టంగవలయు ఎలుక
మీరల్

కూనలు:—అయితే అమ్మా మేం
ఇప్పుడేవెళ్ళి ఎలకని ప
తామే.

పిల్లి:—సరేగానీ—జాగ్రత్తసుమా
భౌ భౌ భౌ భౌ కుక్క మొఱుగు

(మ్యావ్ మ్యావ్ - మ్యావ్ మ్యావ్)
రోమము నిగిడించాలీ

(మ్యావ్ మ్యావ్ - మ్యావ్ మ్యావ్)
బిగురును జూపించాలీ

(మ్యావ్ మ్యావ్ - మ్యావ్ మ్యావ్)

కూనలు:—ఊపిరి బిగియిస్తామూ
దేహము పొంగిస్తామూ
వీపును ఒంగిస్తామూ
రోమము నిగిడిస్తామూ
బిగురును జూపిస్తామూ॥

(ఇంతట్లో—భౌ భౌ భౌ భౌ
కుక్క మొఱుగు దగ్గరగా)

కూనలు:—బాబోయ్! బాబోయ్!—
కుక్క! కుక్క! అమ్మ
యోయ్...పదండి! పదండి!
పారిపోదాం—

[ఇన్ని పెద్దకబుర్లూ చెప్పిన పిల్లి, పిల్లికూనలూ, కుక్కరాగానే పరుగో! ఒకటే పరుగు!]

కూనలు:—అమ్మయ్యో! అదేవిటి ఆ
అరుపు... మాకు భయం
వేస్తోంది! భయంవేస్తోంది!

పిల్లి:—అదీ, కుక్క అరుపు!...ఫరవా
లేదు లెండి—ఎక్కడో దూరం
గావుంది...

కూనలు:—అమ్మో! అది ఇక్కడికి
ఒస్తుందేమో?

పిల్లి:—ఆ కుక్క ఇక్కడికి ఒస్తే,
దానినిచూచి మీరు భయపడ
కూడదు. భయపడితే, మీ
మీదపడి కరిచేస్తుంది...
కుక్కొస్తే మీరేం చేయాలో
తెలుసా? ఎదురుగా నిలుచుని,
భయపడకుండా—
పిరి బిగియించాలీ—

(మ్యావ్ మ్యావ్ - మ్యావ్ మ్యావ్)
హము పొంగించాలీ

(మ్యావ్ మ్యావ్ - మ్యావ్ మ్యావ్)
ప్రను ఒంగించాలీ

మీ ప్రకటనలు!

ప్రకటనలు పత్రికల్లో ఎందుకువేస్తారు? ఇంటింటా అందరూ చదవాలనిన్నీ తద్వారా మీ వ్యాపారము వృద్ధిపొందాలనిన్నీ.

మా 'బాల' ప్రతి ఆంధ్రుని ఇంటికీ, క్రొత్త శృంగారాలతో ప్రతినెలా వెళ్తూవుంటుంది. కాబట్టి మీ ప్రకటన మా 'బాల' కిస్తే మీ వ్యాపారాభివృద్ధికి ఏమీ లోటుండదు.

ప్రకటన రేట్లకు:—

మేనేజరు, 'బాల'

20, సుందరేశ్వరర్ వీధి, మైలాపూర్, మదరాసు.

•ద్వాయి ఫిలిం రివ్యూ:

"ద్రౌపది"

పేకేటి శివరాం

"నాన్నారూ"

"ఏం బాబూ"

"ఈ బొమ్మేమిటి?"

"బెంగాలులో అన్నంలేక మాడిపోయే ఒక దిక్కులేని ఆడది"

"ఇల్లా ఎముకలన్నీ కనిపిస్తూవుందేం?"

"అంతే నాన్నా! తినడానికేమీ లేకపోతే అల్లా అయి చచ్చిపోతారు"

* * *

"ఈ బొమ్మేమిటి నాన్నారూ?"

"మరిచి పోయావూ? నిన్న రాత్రి మనం ఫిలింలో చూచామే—ఆ ద్రౌపది"

"ఆ, అవునవును. అయితే నాన్నారూ ఈ బొమ్మకూడా యిందాకటి బెంగాలు చచ్చిపోయేదానిలాగే వుందేమండీ?"

"ఛా, తప్పునాన్నా! అల్లా అనకూడదు. అది అన్నం లేక చచ్చిపోయే ఆడది. ఇది వేలకొద్దీ సంపాదించే సినీమాతార"

"నాన్నారూ! సినీమాతారంటే ఏమిటి?"

"సినీమాలో నటించేదన్నమాట"

"నటించడం అంటే ఏమిటి నాన్నారూ?"

"నటించడం అంటే అసలు ద్రౌపది! మళ్లే యీ ద్రౌపదికూడా ఆడడం"

"నాన్నారూ అసలు ద్రౌపదికి అయిదుగురు భర్తలని చెప్పేరుగా"

"అవును నాన్నా"

"అయితే యీ ద్రౌపదికికూడా అయిదుగురు—

"నిజంగా కాదు బాబూ—కథలో అలా నటిస్తుంది, అంటే ఆడుతుంది"

"మరే, సినీమాతార ఎలా ఆడుతుందండీ!"

"డైరక్టరు అని ఆడించే వాడుంటాడు"

"ఆయన నేర్పుతాడా అన్నినీ?"

"అవునునాన్నా! ఆయన ఎలా ఆడిస్తే అలా ఆడాలి."

"నాన్నారూ ఈ ద్రౌపదికి ఎవరండీ డైరక్టరు?"

"బాబూరావు పటేలు అని చాలా గొప్పవాడు! ఆయనకి పెద్ద సినీమా పత్రిక వుంది."

"సినీమా పత్రికంటే ఏవిటండీ నాన్నారూ?"

"అంటే—అందులో ఫిలుంల గురించి రాస్తారు. బొమ్మలుకూడా వేస్తారు."

"ఈ ద్రౌపది బొమ్మకూడా వేశారు నాన్నారూ?

"ఓ. బలే బాగా వేశాడు. ఈ ద్రౌపది చాలా గొప్ప చిత్రం అని రాశాడు అందులో"

"ఏడిశాడు"

"ఛా! తప్పునాన్నా! అల్లా అనకూడదు. ఆయన గొప్పవాడు. ఆయన పత్రిక గొప్పది. ఫిలుంకూడా గొప్పదే!"

"అన్నీ అబద్ధాలాడతారేమండీ! నిన్న రాత్రి మనం చూశాంగా! ఆ ఫిలుం ఏమీ బాగులేదు."

"ఏవీ అదేం అలా అనేస్తున్నావ్?"

"నాన్నా! అక్కయ్య పమిట వేసుకోకుండా గెంతుతే మీరేగా 'అడ్డగాడిద లాగా ఏళ్లొచ్చీకూడా పమిట వేసుకోవంటూ కోప్పడ్డారు.

"అవును".

"అయితే ఫిలుంలో ఆ ద్రౌపదికూడా పమిట వేసుకోకుండా గెంతిందే! ఛీ! ద్రౌపదికి సిగ్గూలేదూ ఏమీలేదు."

"అయినా అది గొప్ప ఫిలుం రా నాయనా! ఎన్నోవేల రూపాయ ఖర్చు చేసి తయారుచేశారు!"

"అయితే నాన్నారూ! ఆ ద్రౌపదికి కట్టుకుందుకేనా గుడ్డలు లేకుండా చేశారే! ఛీ—దరిద్రం ఫిలుం. నాకు మావయ్య చూపించిన ఫిల్మే బాగుంది"

"ఏడిసేవ్ ఊరుకో! నీకు ఆర్టంటే తెలీదు."

"ఆర్టంటే ఏమిటి నాన్నారూ?"

"కళ"

"కళంటేనండీ?"

"....."

"అవును తెలిసిందండి నాన్నారూ. కళంటే గుడ్డలిప్పుకుని అడ్డగాడిదెలాగ గెంతడం—అంటే "ద్రౌపది" ఛీ! నే నింకెప్పుడూ ఆ "ద్రౌపదీ" ఫిలుం చూడను....చూడను.

ఆలిండియా రేడియో మదరాస

తెలుగు పిల్లల ప్రోగ్రాముల వివరాలు

ఆగస్టు తే 15-31 దీలు

[211 మీటర్లూ, 41-27 మీటర్లమీదా వినొచ్చు]

16 వ తేదీ లక్ష్మీవారం:

మధ్యాహ్నం 3 నుంచి 3-30 వరకు; హైస్కూల్ పిల్లలకు—డిక్టా ఫోన్ గురించి ప్రసంగం; వెన్నెముక లేని జంతువులు—ప్రసంగం.

17 వ తేదీ శుక్రవారం:

సాయంకాలం 4-30 నుంచి 5 వరకు; బడిపిల్లలకు - గ్రహణంగురించి ప్రసంగం; శరీర వ్యాయామ సాధన.

19 వ తేదీ ఆదివారం:

సాయంకాలం 4-30 నుంచి 5 వరకు; పిల్లల సరదా ప్రోగ్రాం—రిప్ వాన్ వింకిల్—నాటకం; బ్రాహ్మడు—పులి—కంకణం—పాటకథ.

21 వ తేదీ మంగళవారం:

సాయంత్రం 4-30 నుంచి 5 వరకు; బడిపిల్లలకు - పోలీస్టేషను - ప్రసంగం; ఆహారము—ప్రసంగము.

23 వ తేదీ లక్ష్మీవారం:

మధ్యాహ్నము 3 నుంచి 3-30 వరకు హైస్కూల్ పిల్లలకు—వివిధ కార్యక్రమము.

24 వ తేదీ శుక్రవారం:

సాయంకాలం 4-30 నుంచి వరకు; బడిపిల్లలకు - వసంతసేన—కథ పాదరసం గురించి ప్రసంగము.

26 వ తేదీ ఆదివారం:

సాయంకాలం 4-30 నుంచి వరకు; పిల్లల సరదా ప్రోగ్రాం—శ్రావణ భాద్రపదాలు - నాటిక; సూర్యుడ గాలి—పాటకథ

28 వ తేదీ మంగళవారం:

సాయంత్రం 4-30 నుంచి 5 వరక బడిపిల్లలకు - కుక్క నావికుని గురించి ప్రసంగం; రంజిత్ సింగు—ప్రసంగం.

30 వ తేదీ లక్ష్మీవారం:

మధ్యాహ్నం 3 నుంచి 3-30 వరక హైస్కూల్ పిల్లలకు—టైప్ రైటరు—ప్ర సంగం. కుక్కగొడుగులు—ప్రసంగం

31 వ తేదీ శుక్రవారం:

సాయంకాలం 4-30 నుంచి వరకు; బడిపిల్లలకు - తుపాన్లు, గా వానలు - ప్రసంగం; శరీర వ్యాయా సాధన.

ఈ అబ్బాయి పేరు "మూని"
యంచక్కావున్నాడు కాదూ!
కాని, యీ మొగబ్బాయి
వేషం వేసిందెవరో తెల్సా?
ఒక ఆడమ్మాయి.
ఆ అమ్మాయి పేరు
'బేబీ వసుంధర'
ఏ పిల్మ్లలోనో తెల్సా?

... N. Raghava Rao, 20, Sundareswar St., Mylapore, Madras

అ బ్బా యి లూ !

అ మ్మా యి లూ !

ఒక చక్కని తెలుగు ఫిలుం వస్తోంది!

ఏమిటో తెలుసా ?



అందులో 'మౌని' అని ఒకబ్బాయి వస్తాడు.

ఆ అబ్బాయంటే, వాళ్లమ్మకూ, నాన్నకూ ఎంతోప్రేమ.

ఒకరోజున మౌనిని వాళ్లన్నయ్య చంపేశాడు.

పాపం, వాళ్లమ్మ ఎంతో ఏడ్చింది.

'మౌని', వాళ్లనాన్న మహిమవల్ల బ్రతుకుతాడు.

ఆ రాజ్యానికి యువరాజు అవుతాడు 'మౌని'.

ఇదీ కథ.

యీ ఫిలుంలో కన్నాంబ, గౌరీనాథశాస్త్రి.

మాలతి, అద్దంకి, కృష్ణమూర్తి, శివరాం.

గౌరీపతి మొదలైన వాళ్లంతా వేషాలు వేశారు.

ఈ ఫిల్ము రాగానే

వెళ్లి 'మౌని'ని తప్పక చూడండేం!

FAMOUS CINE & STAR COMBINES JT. PRODNS.

19 A, WOODS ROAD, MOUNT ROAD, MADRAS.

a VAUHINI Picture

DIRECTED BY B.N.REDDI

నాగయ్య ... జయమ్మ .. భానుమతి

నారాయణరావు ... లింగమూర్తి ... శివరావు

నటించిన...

వాహినీ వారి

స్వర్గసీమ

వస్తున్నది.....

CAMERA..BARTLEY.... SOUND..DINSHAW..... ART...NAGOOR

Studio..... NEWTONE